క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్హర్: మండలంలోని తాడిచర్లలో నేడు (బుధవారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఇన్‌చార్జ్ ఏఈ శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడిచర్ల 33 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా తాడిచర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నియామకం

కాటారం: బీజేపీ మహాముత్తారం మండల నూతన ఉపాధ్యక్షులను మంగళవారం నియమించినట్లు మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా పసుల శివ, చాట్ల అంజిబాబు, లింగమల్ల సడువలి రావు, కాల్వపల్లి వెంకటేశ్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. నూతనంగా నియామకం అయిన వారికి పలువురు అభినందనలు తెలిపారు.

మైనార్టీ వర్గాల ప్రాతినిధ్యం పెంచాలి

కాటారం: స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ వర్గాలకు ప్రాతినిధ్యం పెంచేలా ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు కృషి చేయాలని కాటారం మాజీ కోఆప్షన్ మెంబర్ జావేద్‌ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిజర్వేషన్ ఉన్న చోట ముస్లింలకు పెద్దపీట వేసే దిశగా ముందుకెళ్లాలని తెలిపారు. జనాభా ప్రకారం మైనారిటీ జనాభాకు సరిపడా రిజర్వేషన్లు, ప్రాతినిధ్యం దక్కడం లేదని అన్నారు. విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ముస్లిం మైనార్టీలు ముందుంజలో వెళ్లాలంటే వారికి రాజకీయ ప్రాముఖ్యత ఎంతో అవసరం అని పేర్కొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

రేగొండ: రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు నేడు (బుధవారం) ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నిత్యావసర సరుకుల పంపిణీ


సరుకులు అందజేస్తున్న ఎంపీ అభిమానులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన గోల్కొండ సామ్యూల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిచాడు. కాగా,ఎంపీ అభిమానులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర మహేష్, చింతకుంట్ల సతీశ్, నల్లభూగ నాగరాజు, ఆస్పత్రి సిబ్బంది హస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం

కాటారం: మండలంలోని దేవరాంపల్లి నుంచి ఎడ్లపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం మండలంలోని దేవరాంపల్లి వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మంథని నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్‌బాబు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.4.45 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గిరిజన సంక్షేమ శాఖ నిధుల నుంచి నిధులను కేటాయించడం హర్షనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఒకరిపై పీడీ యాక్టు నమోదు

గణపురం: వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దురిశెట్టి నిరంజన్‌పై (పీడీ)ప్రివెంటివ్ డిటెన్షన్ కేసు నమోదు చేసినట్లు సీఐ సీహెచ్ కరుణాకర్ మంగళవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మండలం జంగేడు గ్రామానికి చెందిన నిరంజన్ హోటల్ వ్యాపారం చేస్తూ చాలా దొంగతనాలు చేసి పలు స్టేషన్లలో కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. భూపాలపల్లి జిల్లాలోనే 20కి పైగా చోరీలకు పాల్పడ్డాడు. రెండు నెలల క్రితం గణపురం మండలం 1000 క్వార్టర్స్‌లలో దొంగతనాలకు సంబంధించి అతడిని అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించినట్లు తెలిపారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అతడిపై పీడీ యాక్టు కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు.

పట్టుబడిన బియ్యంపై పట్టింపేది?


టేకుమట్లలో నిల్వ చేసిన పట్టుబడిన బియ్యం


పురుగులతో ఉన్న రేషన్ బియ్యం


నిల్వ చేయడంతో నిమ్ముతో పాడైన బియ్యం

- నిర్లక్ష్యంగా సివిల్ సప్లయీస్ అధికారులు
- పురుగులు పడుతున్న బియ్యం
- ఇబ్బందులు పడుతున్న రేషన్ డీలర్లు

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు, పోలీసులు పట్టుకుని మండల కేంద్రంతో పాటు, మండలంలోని రామకిష్టాపూర్(టి) రేషన్ షాపుల్లో రెండు సంవత్సరాలుగా నిల్వ చేస్తున్నారు. పట్టుబడిన బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు స్వాధీనం చేసుకోవాల్సి ఉండగా రెండేళ్లు గడిచినా ఇప్పటి వరకు నిల్వ చేసిన చోట్లనే ఉన్నాయి.

పురుగులు పట్టి, దుమ్ము లేసి..

ఇప్పటి వరకు మండలంలో పోలీస్, సివిల్ సప్లై అధికారుల దాడుల్లో పట్టుబడిన బియ్యాన్ని టేకుమట్లలో 13 క్వింటాళ్లు, రామకిష్టాపూర్(టి)లో 5 క్వింటాళ్ల నిల్వ చేశారు. ఈ బియ్యాన్ని రేషన్ దుకాణాల్లో నిల్వ చేయడం మూలంగా బియ్యం నిమ్ముపట్టి పూర్తిగా చెడిపోయి చెడు దుర్వాసన వస్తోంది. అలాగే బియ్యం పురుగులు పట్టి, దుమ్ముతో తీవ్ర అనారోగ్య సమస్యలకు గురువుతున్నట్లు రేషన్ డీలర్లు తెలపుతున్నారు. అంతే కాకుండా ప్రతీ నెల లబ్ధిదారులకు అందించే బియ్యం కోటనే నిల్వ చేసుకునేందుకు ఇబ్బందులు పడగా, రెండు సంవత్సరాలుగా పట్టుబడిన బియ్యంతో స్థలం సరిపోక పంపిణీ సమయంలో డీలర్లు అవస్థలు పడుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడం మూలంగా ఎక్కడి బియ్యం అక్కడే ఉంటున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి దాడుల్లో పట్టుబడిన బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకుని గోదాంలకు తరలించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందిగా ఉంది



సంవత్సరానికి పైగా పట్టుబడిన బియ్యాన్ని ఇంట్లోనే నిల్వ చేయడంతో దుమ్ముతో ఆస్పత్రి పాలయ్యా. మిగిలిన దొడ్డు బియ్యం నిల్వ చేయడం వల్ల పురుగులు పెరిగి ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా పట్టుబడిన బియ్యాన్ని, మిగిలిన దొడ్డు బియ్యాన్ని అధికారులు వెనక్కి తీసుకుంటే ఇబ్బంది లేకుండా ఉంటుంది.

– నాగుల స్వరూప, రేషన్ డీలర్, టేకుమట్ల

మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు కృషి

- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిరుమల


పశు వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న తిరుమల

కాటారం: మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తామని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య అన్నారు. ఏఎంసీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ రైతుల పాడిపశువుల గూర్చి ఆరా తీసి మందులు పంపిణీ చేశారు. రైతులు పెద్ద ఎత్తున తమ పశువులు తీసుకొచ్చి అంటువ్యాధులతో పాటు వివిధ రోగాలకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూగజీవాలు రైతుల నేస్తాలు అని అవి ఆరోగ్యంగా ఉంటేనే రైతులు వ్యవసాయంలో మంచి లాభాలు ఆర్జిస్తారని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయంలో ముందుకెళ్లేలా వారిని ప్రోత్సహించే విధంగా ఏఎంసీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టడంతో పాటు వారి సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరావు, శ్రీనివాసరావు, రామకృష్ణ, రమేశ్, సింగిల్ విండో డైరెక్టర్లు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, సెక్రటరీ లా షరీఫ్, రైతు సంఘాల నాయకులు, రైతులు, పశు పోశకులు పాల్గొన్నారు.

12న తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కాళేశ్వరం: ఈనెల 12న తహసీల్దార్ కార్యాలయాల ముట్టడికి దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్‌మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం దివ్యాంగుల మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య మాట్లాడుతూ.. దివ్యాంగులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని, ప్రభుత్వం స్పందించి జాప్యం చేయకుండా తక్షణమే పింఛన్లు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుమలచారి, లింగాల సుశాంత్ పాల్గొన్నారు.

క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలి


మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న కుమారస్వామి


రేగొండ: మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్

- ఎంఈఓ కుమారస్వామి

మొగుళ్లపల్లి: మండల స్థాయి క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఈఓ కుమారస్వామి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్ఆర్సీ కార్యాలయంలో పీడీ గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో మండల వ్యాయామ ఉపాధ్యాయులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో అండర్–14, అండర్–17 వయస్సు గల పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాల్లో ఆటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు సందీప్, మహేష్,అజయ్, కార్తీక్ పాల్గొన్నారు.

మండల స్థాయి స్కూల్ గేమ్స్‌పై సమీక్ష

రేగొండ: మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలను సెప్టెంబర్ 12 నుంచి నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి వేల్పుల ప్రభాకర్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో పీఈటీ, పీడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అండర్–14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు బాలబాలికలకు కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు రఘు, విజిత, ప్రతాప్, జే పాల్, తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఎస్సై శ్రావణ్‌కుమార్


రక్తదానం చేస్తున్న ఎస్సై శ్రావణ్‌కుమార్

చిట్యాల: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్సై శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుమారస్వామి జయంతిని పురస్కరించుకొని కైలాపూర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో పాఠశాల ఆవరణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అక్షయ్, సిబ్బంది సౌజన్య, రాజ్‌కుమార్, శీకాంత్ పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


వెలిశాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల: పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని అంకుషాపూర్, రామకిష్టాపూర్(టి)లోని గ్రామీణ రోడ్ల మరమ్మతుకు శంకుస్థాపన చేశారు. అలాగే మండలంలోని వెలిశాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని అన్నారు. ఇప్పటి వరకు ధ్వంసమైన రోడ్ల మరమ్మతుకు నిధులు సైతం మంజూరు చేశామని అన్నారు. మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, డీఎల్‌పీఓ వీరభద్రయ్య, పీఆర్ డీఈ రవికుమార్, ఏఈ మానసారెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ అనిత, ఎంపీఓ గౌడ సురేష్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు దొంతుల శ్రీనివాస్, నాంపెల్లి వీరేశం, శాస్త్రాల కిరణ్, పొన్నం సాంభయ్య, అచ్చె లచ్చన్న, తోడేటి కుమార్ పాల్గొన్నారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి

మొగుళ్లపల్లి: నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని రంగాపురం గ్రామంలో రంగాపురం నుంచి జూకల్ వరకు రూ.30 లక్షలు, ఇస్సిపేటలో ఇస్సిపేట నుంచి చింతలపల్లి వయా పాత ఇస్సిపేట వరకు రూ.100 లక్షలు, ఇస్సిపేట నుంచి వాగొడ్డుపల్లి వరకు రూ.120 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ రామకృష్ణ, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రఫీ, ఆకుతోట కుమారస్వామి, తక్కళ్లపెల్లి రాజు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గణపురం: మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో చర్లపల్లి చింతల నుంచి లద్దగొండ వాగు వరకు రూ.కోటి ముప్పై లక్షలు, ఎస్సీ కాలనీ నుంచి లద్దగొండ వాగు వరకు రూ.20 లక్షలు, కోటగుళ్ల నుండి మామిండ్ల పంపు వరకు రూ.50 లక్షలు, కోటగుళ్ల నుంచి స్మశాన వాటిక వరకు రూ.రెండు కోట్ల యాభై లక్షలతో రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే బుద్దారం బీసీ కాలనీ నుంచి చెంచు కాలనీ మీదుగా రామంజపూరం వరకు రూ.నాలుగు కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చెల్పూరు గ్రామంలోని పంచాయితీ రాజ్ రోడ్డు నుంచి చెల్పూరు మాటు వరకు రూ.కోటీ, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి కుందయ్యపల్లే నుంచి చెల్పూరు వరకు రూ.కోటీ, రవి నగర్ నుంచి టేకుల పాడు చెరువు వరకు రూ.కోటీతో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే చెల్పూరు గ్రామ శివారులో మాటు వద్ద రూ.27.5 లక్షలతో ఏర్పాటు చేసిన మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఆయన వెంట పలు శాఖల అదికారులు,నాయకులు వున్నారు.

స్లాబ్ కల్వర్టుకు శంకుస్థాపన


చెల్పూరులో మాటు వద్ద మోటార్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల: మండలంలోని గిద్దెముత్తారం–కాల్వపల్లి గ్రామాల మధ్య ఉన్న లో లేవల్ కల్వర్టుకు రూ.కోటి నిధులతో స్లాబ్ కల్వర్టుగా నిర్మాణం చేపట్టడానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గాజర్ల అశోక్, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవిసత్యం, మాజీ జెడ్పీటీసీలు ఓరం సమ్మయ్య, పులి తిరుపతిరెడ్డి, పీఆర్ డీఈ రవికుమార్, ఏఈ అరుణ, తహసీల్దార్ షేక్ ఇమామ్‌బాబా, నాయకులు సంజీవ్, పోశాలు, రవీందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి


మల్హర్: కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ శ్రీరామ్మూర్తి, సిబ్బంది


కాటారం: కేజీబీవీలో..


మొగుళ్లపల్లిలో..

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలు, కళాశాలల్లో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. కాళోజీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన రచనలు, ఆలోచనలు సామాజిక చైతన్యానికి దారితీశాయని వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్


చిట్యాల: జడలపేటలో..


నైన్‌పాకలో..


రేగొండలో..


మహదేవపూర్‌లో..

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక


కాటారం: విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

కాటారం: కళా ఉత్సవ్ పోటీల్లో మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీల్లో పలు విభాగాల్లో దేవసోత్ నవీన్, ఓంరెడ్డి, మణికంఠ, దుర్గాప్రసాద్ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, డిప్యూటీ వార్డెన్ మహేందర్, ఆర్ట్ టీచర్ ఆడెపు రజనీకాంత్, అధ్యాపకులు బలరాం, కృష్ణమాచారి, సంతోష్, రాజబాబు, వెంకట్రామిరెడ్డి, రాజు, నీలిమ, పద్మా పాల్గొన్నారు.

టేకుమట్ల: ఈ నెల 8న జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి కళా ఉత్సవ్‌లో మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ఎస్ఓ నాగపూరి స్వప్న తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు కీర్తన, రిషిత, లక్షయ, అక్షిత, రిషిత, లావణ్యలను ఉపాధ్యాయ బృందం మంగళవారం పాఠశాలలో అభినందించింది. స్వరూప, శైలజ, స్వప్న, మమత, ఉమ, రజిత, సౌందర్య, స్వప్న, రజిత పాల్గొన్నారు.


టేకుమట్లలో..

కాచి చల్లార్చిన నీటినే తాగాలి

- డాక్టర్ నాగరాణి


కస్తూర్బా బాలికల విద్యాలయంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగరాణి

మొగుళ్లపల్లి: కాచి చల్లార్చిన నీటినే తాగాలని డాక్టర్ నాగరాణి అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, కోర్కిశాల గ్రామంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం, మోడల్‌స్కూల్, గ్రామాల్లో మొగుళ్లపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. మోడల్‌స్కూల్‌లో 46 మందికి, కెజీబీవీలో 45, ఎల్లారెడ్డిపల్లిలో 45 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పారిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, ఆశవర్కర్లు విజయ, ప్రియాంక, శ్రీలత ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు కిందకు దూసుకెళ్లిన కారు


బురదలో ఇరుక్కుపోయిన కారు

కాటారం: మండలంలోని మేడిపల్లి టోల్‌గేట్ సమీపంలో మంగళవారం కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. టోల్‌గేట్ సమీపంలోకి కారు వస్తున్న క్రమంలో రోడ్డు పక్కకు దిగి బురద పొలాల్లోకి వెళ్లింది. కారు ముందు భాగం బురదలో ఇరుక్కుపోవడంతో కారు కొంత మేర పాడైంది. కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదని తెలిసింది.